జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 15 మార్చి 2026 పేజీలు : 14



2 లో..

## పది' పరీక్ష.. తొలిరోజు ప్రశాంతం

## గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ, డొమెస్టిక్
# గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదు

- ఎల్పీజీ గ్యాస్ కృత్రిమ సరఫరా కొరత నేపథ్యంలో గ్యాస్ సక్రమ సరఫరా, పర్యవేక్షణ విషయమై ప్రభుత్వం "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" ని ఏర్పాటు
- గ్యాస్ ఏజెన్సీలు ఎప్పటిలాగే డెలివరీ చేయాలి
- ఎక్కడ డెలివరీ ఆపకూడదని, ప్రతిరోజు గ్యాస్ డెలివరీ ఉండాలి
- ఏ రోజు కా రోజు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

నల్గొండ మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):

అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా లేదన్న సాకుతో జిల్లాలోని హాస్టల్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల భోజనానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ప్రిన్సిపాళ్లను, సంక్షేమ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.

6 లో..





## ప్రతి పేదవాడి సొంతింటి కలను నెర వేరుస్తాం..!

**త్వరలో మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా కృషి చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం దామరచర్ల మండలంలోని కేశవాపురం, రామోజీ తండాలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.

## బీజేపీ ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్ రాష్ట్ర
# కన్వీనర్‌గా రిటైర్డ్ కల్నల్ సుంకర

2

తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం మరియు సైనికులను రాజకీయంగా బలోపేతం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ ఒక కీలక అడుగు వేసింది.



## నల్గొండ మార్కెట్ చైర్మన్ పదవీకాలం 6 నెలలు పొడగింపు



8

## పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలి

2



# పది' పరీక్ష.. తొలిరోజు ప్రశాంతం

**ఉత్సాహంగా పరీక్ష రాసిన విద్యార్థులు**

**పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ సలీం షరీఫ్**

**తుంగతుర్తి పట్టణంలో 3 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ**

**తప్పిదాలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం**



**తుంగతుర్తి, మార్చి 14,(ప్రజా జ్యోతి):**

పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శనివారం తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో మొత్తం 3 పరీక్ష కేంద్రాల్లో 551 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, ఒక్క విద్యార్థి గైరాజర్ కాగా 550 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్పాట్ సలీం షరీఫ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి ప్రతీ గదికి తిరిగి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించొద్దని ఎగ్జామినర్లకు సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలన్నారు. పక్క వారితో మాట్లాడకుండా విద్యార్థులు ఎవరంతలో వారు పరీక్ష రాసేలా చూడాలని, కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాట ులో ఉంచాలని, ఇతర సదుపాయాలన్నీ కల్పించాలని ఆదేశించారు.

# పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలి

**అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలి, వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ**

నల్గొండ మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు సవ్యంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం పదవతరగతి పరీక్షలు ప్రారంభం కాగా, నల్గొండ జిల్లా కేంద్రం లోని సైంట్ ఆల్ఫాన్స్, నల్గొండ మండలం దోమలపల్లి జెడ్ పి హెచ్ ఎస్, మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అన్ని కేంద్రాలలో విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలను సంబంధిత పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీరు ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా కుండలలో చల్లటి నీరు ఉంచాలని, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాత పరీక్ష కేంద్రంలోకి పంపించాలని చెప్పారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల డిపాజిట్ ను పోలీస్ భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలవద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రంలోకి ఇతరులేవరు వెళ్లకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జీరాక్స్ కేంద్రాలు మూసివేసేలా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగరాదని,పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు.



# ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేరుస్తాం..!

## త్వరలో మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):**

అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా కృషి చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం దామరచర్ల మండలంలోని కేశవాపురం, రామోజీ తండాలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం పక్కన పెట్టి కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల మంజూరు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిందన్నారు. ప్రజల ఆశీస్సులతో ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో విజయం సాధించిందని అన్నారు. కాంగ్రెస్ పనితీరును తమ ఓటుతో ప్రజలు నీరాజనాలు పలికి ఆమోదించారన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అతి త్వరలోనే 2500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆడోత్ సైదా నాయక్, గ్రామ, మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా రిటైర్డ్ కల్నల్ సుంకర

**మాజీ సైనికుల సంక్షేమమే ధ్యేయంగా**

**బీజేపీ అధిష్టానం కీలక నిర్ణయం**

**కోదాడ నియోజకవర్గ వాసికి**

**దక్కిన అరుదైన గౌరవం**

**రాష్ట్రవ్యాప్త పర్యటనలు, సమస్యలపై**

**సమగ్ర నివేదికకు సన్నద్ధం**

**కోదాడ రూరల్, మార్చి 14 ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలో మాజీ సైనికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం మరియు సైనికులను రాజకీయంగా బలోపేతం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ ఒక కీలక అడుగు వేసింది. తెలంగాణ రాష్ట్ర బీజేపీ "ఎక్స్-సర్వీస్‌మెన్ సెల్" రాష్ట్ర కన్వీనర్‌గా సూర్యాపేట జిల్లాకు చెందిన విశ్రాంత సైనిక అధికారి, రిటైర్డ్ కల్నల్ సుంకర శ్రీనివాసరావును నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.?నేపథ్యం మరియు అనుభవం,?దేశ రక్షణలో సుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో సేవలందించిన కల్నల్ సుంకర శ్రీనివాసరావు, పదవీ విరమణ అనంతరం కూడా విశ్రమించకుండా మాజీ సైనికుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అఖిల భారత పూర్వ సైనిక్ సేవా పరిషత్ తెలంగాణ ప్రాంత రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది మాజీ సైనికులతో ఉన్న సన్నిహిత సంబంధాలు, వారి సమస్యలపై ఉన్న లోతైన అవగాహనను గుర్తించిన బీజేపీ అధిష్టానం, పార్టీలో ఈ కీలక బాధ్యతలను ఆయనకు అప్పగించింది.?ఈ నియామకం ఖరారైన వెంటనే కల్నల్ సుంకర శ్రీనివాసరావు రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్. రామచంద్రరావు, రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, జాతీయ బీజేపీ బీసీ అధ్యక్షులు డా. లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ కొత్త అంజి రెడ్డి తదితర నేతలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ సైనికుల గొంతుకగా పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించాలని నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్న శ్రీనివాసరావు

బాధ్యతలు స్వీకరించిన అనంతరం కల్నల్ సుంకర శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఉన్న మాజీ సైనికుల అసోసియేషన్లతో అతి త్వరలోనే సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు.?"మాజీ సైనికులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, పెన్షన్ ఇబ్బందులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు మరియు వారి కుటుంబాల అభివృద్ధికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలను సేకరిస్తాం. వీటిపై ఒక సమగ్రమైన నివేదికను రూపొందించి రాష్ట్ర నాయకత్వానికి, తద్వారా కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తాం. మాజీ సైనికులు కేవలం సరిహద్దులకే పరిమితం కాకుండా, రాజకీయ వ్యవస్థలోనూ భాగస్వాములై సమాజ సేవకు ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.?కల్నల్ సుంకర శ్రీనివాసరావు నియామకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాజీ సైనిక సంఘాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అఖిల భారత పూర్వ సైనిక్ సేవా పరిషత్ సభ్యులు, భూపాలపల్లి, సిద్దిపేట, వరంగల్, నల్గొండ తదితర జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకంతో తెలంగాణలో మాజీ సైనికుల సమస్యలకు ఒక పరిష్కార వేదిక దొరికినట్లయిందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఈ నెల 16న కల్లుగీత కార్మిక సంఘం నిరాహార దీక్ష.

**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):**

ఈనెల 16న,కల్లుగీత కార్మికులుఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాములు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు దినదిన గండం నూరేళ్ల ఆయుష్షుగా జీవితాన్ని కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి తాము అనేక పర్యాయాలు తమ బాధల గురించి తెలిపినప్పటికీ పట్టించుకోవడంలేదని వార్త అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కల్లుగీత కార్పొరేషన్కు 5000 కోట్లు కేటాయించాలని అదేవిధంగా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను 4000 పెన్షన్ ను 10 లక్షల ఎక్స్ గ్రేషియా పెంచాలని వారి డిమాండ్ చేశారు. భర్త చనిపోతే భార్యకు వెంటనే పెన్షన్ వర్తింపజేయాలని నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను నెలకొల్పాలని వారు కోరారు. జిల్లాలో పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా ను విడుదల



చేయాలని ఈ సమస్యల సాధన కోసం తాము ఈనెల 16వ తేదీన స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. వీరితోపాటు సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి చనగాని లక్ష్మయ్య,అధ్యక్షుడు బోడ వెంకన్న,వేములపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మ గాని శీను,అయితగాని పాపయ్య, దామరచర్ల మండలం అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ దుర్గయ్య,గొల్లపల్లి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలపై ఎంఈఓ నిర్లక్ష్యం సమాధానం

## ఎంఈఓ తీరుపై విలేకరుల అసహనం

**తుంగతుర్తి, మార్చి 14,(ప్రజా జ్యోతి):**

పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించి జవాబుదారుగా నిలవవలసిన మండల విద్యాశాఖ అధికారి పరీక్షల తీరు పై అడిగిన ప్రశ్నలకు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన తీరుపై విలేకరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శనివారం జరిగిన పదో తరగతి పరీక్షల నిర్వహణపై మొదటి రోజు విద్యార్థుల హాజరు వివరాలపై అడగగా నాకు తెలవదు అంటూ చెప్పడం పట్ల ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. సాక్షాత్తు మండల విద్యాధికారి వద్ద స్పష్టత లేకపోవడం శోచనీయం. పదవ తరగతి పరీక్షలు శనివారం నుండి ప్రారంభం కాగా మొదటి రోజు నిర్వహించిన పరీక్షకు తుంగతుర్తి మండల కేంద్రంలో ఎన్ని పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు?ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారు?ఎంత మంది గైరహాజరయ్యారనే విషయంపై విలేకరులు ఎంఈఓ ను వివరణ కోరగా తనకు తెలియదని, పరీక్షల ఇన్చార్జిల ఫోన్లు స్విచ్ఛాఫ్ వస్తున్నాయని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేసింది. పరీక్షల నిర్వహణలో ముఖ్యపాత్ర పోషించాల్సిన విద్యాశాఖ అధికారి కే హాజరు వివరాలు తెలియకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల హాజరు, కేంద్రాల పరిస్థితులపై సమగ్ర సమాచారం ఉండాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పరీక్షల నిర్వహణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# అసెంబ్లీ లో ఉద్యోగాల కల్పన పై గళమెత్తాలి

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ

**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):**

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత 2024 సంవత్సరం ఆగస్టు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని అసెంబ్లీలో ప్రకటించారని, ఉద్యోగ నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు వేయికళ్లతోఎదురుచూస్తున్నారని మార్చి 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నోటిఫికేషన్ గురించి అసెంబ్లీలోప్రస్తావించాలని కోరుతూ శనివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ )కి బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బంటు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేసిన యువత ఉద్యోగ నోటిఫికేషన్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క సమయాన్ని డబ్బును వృధా చేసుకుంటున్నారన్నారు. మార్చి 16 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల ప్రకటన గురించి మాట్లాడాలని నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో ఎమ్మెల్యే తన గళం విప్పాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు ఆ మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ పక్షాన ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటనిలబెట్టుకుంటుందని అసెంబ్లీలో ఉద్యోగాల ప్రస్తావన గురించి మాట్లాడతానని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్, లవన్ కుమార్, రవి గౌడ్, రాపోలు రాంబాబు, నాగార్జున్, సందీప్, స్వప్న, గాయత్రి, అనూష, అను పల్లవి, శ్వేత, దీప, లక్ష్మి మేఘన, నాగరాజు ,మౌన్యనాయక్, రాము, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# రంజాన్‌తో పాల పంపిణీకి తలమునకలు..

## 5 వేల ముస్లిం కుటుంబాలకు 750 తోఫాలు ఎలా..?

## ఎలా పంచాలంటూ తల పట్టుకున్న ముస్లిం మత పెద్దలు

**తుంగతుర్తి, మార్చి 13, (ప్రజా జ్యోతి):**

పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ తోఫా గిఫ్టుల పథకం తుంగతుర్తి నియోజకవర్గంలో అబాసు పాలు అవుతుంది, నియోజకవర్గంలోని తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల, నాగారం, అర్వపల్లి, తిరుమలగిరి, అడ్డగూడూరు, మోత్కూరు, శాలిగౌరారం మండలాలకు సంబంధించి పేద ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం 750 రంజాన్ తోఫా గిఫ్టులు పంపిణీ చేశారు, రంజాన్ గిఫ్టులు వచ్చిన 750 గిఫ్టులలో ప్రతి మండలానికి 80 చొప్పున ఆయా మండలాల తాసిల్దారులు మత పెద్దలు కార్యాలయానికి వచ్చి గిఫ్టులు తీసుకుపోవాల్సిందిగా కోరుతున్నారు.ప్రతి మండలంలో ఆరు నుండి ఏడు మసీదులు ఉన్నాయి.అంతేకాక ప్రతి మండలంలో పేద ముస్లిం కుటుంబాలు





600 పైగా ఉన్నాయి, తీసుకువెళ్లిన రంజాన్ తోఫాలు ఎలా పంపిణీ చేయాలో అర్థం కాక ముస్లిం మత పెద్దలు తల పట్టుకుని కూర్చున్నారు.మా మండలంలో ఎక్కువ మొత్తంలో పేద ముస్లింలు ఉన్నారని తమకు ఎక్కువగా రంజాన్ తోఫాలు ఇవ్వాలంటూ సంబంధిత తాసిల్దారులతో ముస్లిం పెద్దలు కోరుతున్నారు, నియోజకవర్గానికి వచ్చినవే 750 రంజాన్ తోఫాలని వాటిని తొమ్మిది మండలాలకు విభజించి ప్రతి మండలానికి 80 చొప్పున పంపిణీ చేస్తున్నామని ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని సంబంధిత మండలాల తాహసిల్దారులు చెప్తున్నారు.దీంతో రంజాన్ తోఫా గిఫ్ట్ ల పంపిణీ విషయంలో ముస్లింల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మండలానికి 80 రంజాన్ తోఫా గిఫ్టులు తీసుకెళ్లి ఏ విధంగా పంపిణీ చేయాలో అర్థం కావడం లేదని అధికారులు వచ్చి లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయాలని ముస్లింలు కోరుతున్నారు.ఈ విషయంపై ముస్లిం మత పెద్దలు తమ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు స్పందించి రంజాన్ తోఫా గిఫ్టులు ప్రతి పేద ముస్లింలకు అందరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పేద ముస్లింలు కోరుతున్నారు.

## తోఫా గిఫ్టులు అందరికీ పంపిణీ చేయాలి

## ఎండి జాన్, అధ్యక్షులు

**తుంగతుర్తి (మజీద్ ఏ నూర్)**



తుంగతుర్తి మండలంలో ని వివిధ గ్రామాల్లో 600 పైగా పేద ముస్లింల కుటుంబాలు ఉన్నాయి,ఒక్క కాశీ తండాలోనే వందకు పైగా ముస్లిం కుటుంబాలు ఉన్నాయి, కానీ సంబంధిత తహసిల్దార్ కేవలం 80 రంజాన్ తోఫా గిఫ్టులు ఇస్తున్నామని చెప్తున్నారు, వీటిని తీసుకెళ్లి ఎలా పంపిణీ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనారంజాన్ తోఫా గిఫ్టులు అందరికీ ఇచ్చే విధంగా పంపిణీ చేయాలి

# చుట్టూ నీరు.. నట్టనడుమ కరువు



## పాత సూర్యాపేట 'ఎస్సారెస్పీ' కాలువ కన్నీటి వ్యథ!

## వృథాగా పారుతున్న జలాలు

## పిల్ల కాలువలు లేక ఎండిపోతున్న పొలాలు

## వరద మధ్యలో వట్టి నేలలు

## ఆత్మకూరు మండలంలో ఎస్సారెస్పీ కాలువ వెతల భారతం!

## కళ్ళ ముందే ఎండిపోతున్న సాగు భూములు

## "నలుదిక్కులా నదీ జలాలు.. నట్టనడుమ ఎండిన పొలాలు.. ఇది పాత సూర్యాపేట, ఆత్మకూరు రైతుల తలరాత కాదు,పాలకుల నిర్లక్ష్యపు వ్రాత!"

### "చుట్టూ సూర్యాపేట.. నట్టనడుమ నల్లగొండ ..

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి):నీ గోరిఖర్ధం కొడకో.."అన్న పాత సామెత నేడు ఆత్మకూరు మండలం మరియు పాత సూర్యాపేట రైతుల పాలిట నిజమవుతోంది. నిండుగా ప్రవహించే ఎస్సారెస్పీ కాలువలు పక్కనే ఉన్నా, చేతికందని ద్రాక్షలా సాగునీరు ఊరిస్తోంది. ప్రధానంగా ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో పిల్ల కాలువలు లేక నీరంతా వృధాగా పారుతుంటే, పొలాలు మాత్రం నెర్రెలు బారుతున్నాయి.

### మండల వ్యాప్తంగా అదే దుస్థితి

ఒక్క పాత సూర్యాపేటలోనే కాదు, ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల మీదుగా ఎస్సారెస్పీ ప్రధాన కాలువలు, మేజర్ కాలువలు వెళ్తున్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో రైతు పొలానికి నీరు చేరే వ్యవస్థ మాత్రం అస్తవ్యస్తంగా ఉంది. కాలువలు నలుదిక్కులా పారుతున్నా, నీటి వినియోగం అత్యల్పంగా ఉండటం.. అధిక భాగం నీరు వృధాగా కిందికి వెళ్ళిపోవడంపై రైతాంగం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది.

### పిల్ల కాలువలు లేక నీటి కష్టాలు

పాత సూర్యాపేట నుంచి ఆత్మకూరు మండలంలోని గ్రామాలకు నీరు పారాలంటే తూములు మరియు పిల్ల కాలువల నిర్మాణం అత్యవసరం. అయితే, దశాబ్దాలు గడుస్తున్నా





ఈ మౌలిక వసతుల కల్పనలో పాలకులు, అధికారులు విఫలమయ్యారు. కాలువ పక్కనే భూములు ఉన్న రైతులు సైతం డీజిల్ ఇంజన్లు, విద్యుత్ మోటార్లపై ఆధారపడి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. "కళ్ళ ముందే నీరు పారుతున్నా.. కప్పకు దాహం తీరని చందంగా" మా పరిస్థితి తయారైందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

### వృధా అవుతున్న వనరులు

కాలువల్లో పూడిక పేరుకుపోవడం, కట్టలు బలహీనపడటం, చివరి ఆయకట్టు వరకు నీరు చేరకపోవడం వంటి సమస్యలు ఆత్మకూరు మండల రైతులను వేధిస్తున్నాయి. ప్రధాన కాలువ నుంచి నీటిని మళ్ళించే చిన్న చిన్న కాలువలు లేకపోవడంతో, నిండుగా



ప్రవహిస్తున్న నీరంతా ఎవరికీ ఉపయోగపడకుండానే సముద్రం పాలు కావడమో లేదా దిగువ ప్రాంతాలకు వెళ్లిపోవడమో జరుగుతోంది.

### రైతాంగ డిమాండ్

పాత సూర్యాపేటతో పాటు ఆత్మకూరు మండలంలోని ప్రతి ఎకరాకు ఎస్సారెస్పీ జలాలు అందేలా వెంటనే సర్వే నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న పిల్ల కాలువలను నిర్మించాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ వృధా ప్రవాహానికి అడ్డుకట్ట వేసి,సాగునీటి వ్యవస్థను క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేత



**ఆలేరు, మార్చి 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పరీక్ష రాయడానికి అవసరమైన వస్తువులను శనివారం హెచ్ఎం వెంకటేశ్వరరావు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభమవుతున్నందున విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించినట్లు చెప్పారు. కాంగ్రెస్ యువజన జిల్లా నాయకుడు క్యాసగల్ల చంద్రశేఖర్ సహకారంతో విద్యార్థులకు ఈ కిట్లను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఈ విధంగా సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉండటం వల్ల వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయగలరని తెలిపారు. పేద విద్యార్థులకు సహకారం అందించేందుకు దాతలు రాబోయే రోజుల్లో ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడు , పెన్నులు బహుకరించిన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్

ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి .
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణశీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ శనివారం విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు అందించరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని,భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు.
పదవ తరగతి పరీక్షలను బాగా రాసి, మంచి మార్కులను




సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, తమ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. పుస్తకా లతో పాటు, సమాజాన్ని చదివి, మంచి పౌరులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయితేజ, నరేందర్,మహేష్ తదితరులు న్నారు.

# నాంపల్లిలో పదో తరగతి పరీక్షలు తొలి రోజు ప్రశాంతం



నాంపల్లి,మార్చి,14(ప్రజా జ్యోతి):పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాగంగా శనివారం తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నాంపల్లి మండల విద్యాశాఖ అధికారి కె. మల్లికార్జునరావు తెలిపారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి పరీక్ష సెంటర్లో 190 మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాల పెద్దాపురం సెంటర్లో 200 మంది విద్యార్థులు తొలి రోజు 100శాతం మంది విద్యార్థులు హాజరైనారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా నాంపల్లి ఎస్సై లింగారెడ్డి సమక్షంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిడెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామం పరిశుభ్రంగా ఉంచుట కొరకు అందరూ సహకరించాలి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**భువనగిరి,రూరల్ 14**

(ప్రజాజ్యోతి)బిఎన్ తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన – ప్రగతి పాలనలో భాగంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు గ్రామంలో "ర్యాలీ తీసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ ప్రజలందరు సహకరించాలని గ్రామస్తులను కోరారు.గ్రామ




పరిసరాలలో,చెత్తను ఎక్కడ పడితే అక్కడ,వేయకుండా,ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి




చెత్త,పొడి చెత్తను,వేరు చేసి ఇవ్వాలని కోరారు.దోమల నివారణ కొరకు మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మహిళలను కోరారు.రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో మంచినీటి కొరత రాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని,గ్రామంలో ఎలాంటి సమస్యలు "ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం అయ్యేవిదంగా కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, వార్డు సభ్యులు దొంకేన పాండు రంగం,జిన్న కవిత,జూపల్లి లావణ్య,ఉడుత మణికంఠ,తోటకురి రమేష్,జిన్న నర్సింహ,పిన్నం హంసమ్మ,తోటకురి పాండు,పిన్నం కవిత,గ్రామ పంచాయతీ కరోబర్ ఉడుత శ్రీశైలం,మోర నర్సి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్,నకిరేకంటి హరి బాబురావుల మహిపాల్ గంగాదేవి కిష్టయ్య పాల్గొన్నారు

# మన సంస్కృతి, సంప్రదాయాలను మేలుకొలిపేలా నాటికలు దోహదపడతాయి

## - కవి,రచయిత వారణాసి ఆంజనేయులు

**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):**

మన సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి మేలుకొలిపే విధంగా సాంఘిక పద్య నాటికలు ఎంతగానో దోహదపడతాయని రిటైర్డ్ ఉపాధ్యాయుడు, కవి, రచయిత వారణాసి ఆంజనేయులు అన్నారు.










తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ ల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణం లోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ – 2026 జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలను శనివారం 6వ రోజు తెలంగాణ నాటక సమాఖ్య సూర్యాపేట ఉపాధ్యక్షుడు విలకత్తుల పుల్లయ్య తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పద్యాల ద్వారా తెలుగు భాషలోని మాధుర్యం, స్పష్టమైన ఉచ్చారణ మరియు పదజాలంపై పట్టు పెరుగుతుందన్నారు . నాటికల్లోని ఇతివృత్తాలు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత మరియు మానవీయ సంబంధాల పట్ల అవగాహన కలిగిస్తాయన్నారు . నేటి కార్యక్రమంలో భాగంగా మొదట చిన్నారులచే నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం "శ్రీ ఖడ్గతిక్కన" పద్య నాటకం డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారిచే ప్రదర్శింపబడింది. అనంతరం నటీనటులకు, సాంకేతిక నిపుణులను శాలువాలతో సన్మానించి ప్రోత్సాహకబహుమతులు అందజేశారు. తదుపరి డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి వారిచే ఇది కొత్త కథ సాంఘిక నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడసాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షుడు పరిమి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ ప్రతిపాదించిన 10 లక్షల నిధులతో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణం తొందరలోనే పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవకతవకులు జరగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దివ్య మకర జ్యోతి కార్తీక్, ఉప సర్పంచ్ కొల్లూరు లత నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గంగపురం మల్లేష్, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఎంజి ఈ ఆర్ జి నిధుల నుండి పది లక్షల రూపాయలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు కావడంతో శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కొబ్బరికాయ కొట్టి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాలను అభివృద్ధి పదంలో నడిచేందుకే నిధులు మంజూరు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనే సిద్దులు, ఉపసర్పంచ్ రాములు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి,నాయకులు వంగాల మహేందర్, నర్సింగ్, చందు వార్డు సభ్యులు పాల్గొన్నారు

# గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ, డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదు

## ఎల్పీజీ గ్యాస్ కృత్రిమ సరఫరా కొరత నేపథ్యంలో గ్యాస్ సక్రమ సరఫరా, పర్యవేక్షణ విషయమై ప్రభుత్వం "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" ని ఏర్పాటు

## గ్యాస్ ఏజెన్సీలు ఎప్పటిలాగే డెలివరీ చేయాలి

## ఎక్కడ డెలివరీ ఆపకూడదని, ప్రతిరోజు గ్యాస్ డెలివరీ ఉండాలి

## ఏ రోజు కా రోజు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

**నల్గొండ మార్చి 14(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ స్టాక్స్ తగ్గినప్పటికీ జిల్లాలో డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఏలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా లేదన్న సాకుతో జిల్లాలోని హాస్టల్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల భోజనానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ప్రిన్సిపాళ్లను, సంక్షేమ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. యుద్ధం కారణంగా ఏర్పడిన ఎల్పీజీ గ్యాస్ కృత్రిమ సరఫరా కొరత నేపథ్యంలో గ్యాస్ సక్రమ సరఫరా, పర్యవేక్షణ విషయమై ప్రభుత్వం "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" ని ఏర్పాటు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, పౌరసరఫరాల జిల్లా అధికారి కన్వీనర్ గా, పోలీస్

సూపరింటిండెంట్, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఓఎంసీ రీజనల్ మేనేజర్, ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పౌరసంబంధాల అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఎల్పిజి గ్యాస్ సరఫరా ఏజెన్సీల ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన "జిల్లా స్థాయి ఇంధన సరఫరా పర్యవేక్షణ కమిటీ" సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా కమర్షియల్ ఎల్పిజి గ్యాస్ సరఫరాలో తేడా రావడం జరిగిందని, యుద్ధము మొదలైనప్పటి నుండి గ్యాస్ సరఫరా కొద్దిగా తగ్గినప్పటికి గడిచిన నాలుగు రోజుల నుండి మాత్రమే జిల్లాలో సమస్య వచ్చిందని తెలిపారు. అయితే డొమెస్టిక్ గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, కమర్షియల్ స్టాక్స్ మాత్రమే తగ్గాయని స్పష్టం చేశారు. గతంలో సిలిండర్ సరఫరాకు 21 రోజుల సమయం ఉండగా, ప్రస్తుతం గ్యాస్ ఏజెన్సీలు దానిని 45 రోజులకు మార్చడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రతిరోజు జిల్లాలో సరఫరా అవుతున్న ఎల్పిజి గ్యాస్, ప్రస్తుత స్టాక్ వివరాలు, ప్రత్యేకించి శనివారం నాటి గ్యాస్ సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, హాస్టళ్లలో గ్యాస్ సరఫరా వివరాలను, ప్రతిరోజు వాడే వివరాలను ప్రిన్సిపాల్స్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాట్లాడుతూ యుద్ధం కారణంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా కొద్దిగా తగ్గిందని, అయితే ఆందోళనతో బుకింగ్స్ ఎక్కువగా పెరిగాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొమెస్టిక్ ఎల్ పి జి గ్యాస్ సరఫరా లో ఎలాంటి తేడాలు లేనందున డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ సరఫరా ఎట్టి పరిస్థితులలో ఆగకూడదని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు ఎప్పటిలాగే డెలివరీ చేయాలని, ఎక్కడ డెలివరీ ఆపకూడదని, ప్రతిరోజు గ్యాస్ డెలివరీ ఉండాలని, ఏ రోజు కా రోజు డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో ఎల్ పి జి గ్యాస్ ను బ్లాక్ చేయడం, లేదా డొమెస్టిక్ సిలిండర్ లను కమర్షియల్ కు వాడడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటివరకు డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ కు వినియోగించినందుకుగాను 22 మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ డ్రైవ్ నిరంతరం కొనసాగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని, అవసరం ఉంటేనే బుక్ చేసుకోవాలని, అలాగే హాస్టళ్లు, పాఠశాలల ప్రిన్సిపాల్స్ సైతం ఆందోళనలకు గురై నెలరోజులకు సరిపడా గ్యాస్ ముందే బుక్ చేయవద్దని, వారానికి సరిపడా గ్యాస్ ను మాత్రమే బుక్ చేయాలని,వారం తర్వాత తిరిగి బుక్ చేసుకోవాలని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు సీనియార్టీ ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని, ఏజెన్సీలు రూపొందించిన ఇండెంట్ ఫార్మేట్ ను ప్రిన్సిపల్స్ సంతకం చేసి సంబంధిత ఏజెన్సీకి పంపిస్తే వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారని స్పష్టం చేశారు. ఏజెన్సీలు ప్రతిరోజు గ్యాస్ డెలివరీ అయ్యేలా చూడాలని,ఎక్కడ డెలివరీ ఆపకూడదని, అలాగే నో స్టాక్స్ ఉండరాదని, ఏ రోజు డెలివరీ అదే రోజు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బ్లాక్ మార్కెటింగ్ చేయడం, డెలివరీ బాయ్స్ ఎక్కువ డబ్బులు తీసుకోవడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే విషయాన్ని క్షేత్రస్థాయి సిబ్బందికి సైతం తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా దాటి ఇతర ప్రాంతానికి గ్యాస్ వెళ్లకుండా కట్టుబద్ధమైన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా అక్రమంగా గ్యాస్ సరఫరా చేస్తున్నా, గ్యాస్ కలిగి ఉన్న సీజ్ చేయాలని, ప్రతి విద్యా సంస్థ, ఆసుపత్రులు ప్రతిరోజు గ్యాస్ పరిస్థితిపై సమీక్షించాలన్నారు. ఈ సందర్భంగా కమర్షియల్ గ్యాస్ సరఫరా అవుతున్న జిల్లాలోని అన్ని హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైతే కమర్షియల్ స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు జిల్లా స్థాయి కమిటీ తీర్మానం చేసింది. ఏ ఎస్ పి రమేష్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ రాంపతి, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, కేజీబీవీ, మహాత్మ జ్యోతిబాపూలే, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, సంక్షేమ హాస్టళ్ల ఆర్సివోలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.



# లక్కవరంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన....



**అనంతగిరి మార్చి 14 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని లక్కవరం గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులు సుమారు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి శనివారం శంఖుస్థాపన చేశారు.ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఆళ్ల నవ్య సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి,అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరపల్లి లక్ష్మారెడ్డి,ముఖ్య నాయకులు బుర్ర పుల్లారెడ్డి,పిఎసిఎస్ గొండ్రియాల మాజీ చైర్మన్ బుర్ర నర్సింహారెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,వార్డు సభ్యులు మంద భవాని,మంద వెంకటేశ్వర్లు,ఇలవల రమాదేవి, పంచాయతీ కార్యదర్శి త్రివేణి,సురేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కబీర్ సాహెబ్,వి.పుల్లారెడ్డి,జ్యోతి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ ప్రారంభం



**ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో కూరగాయల మార్కెట్ ను శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఉండి వ్యాపారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ జయమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ నికిత మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్,వార్డు సభ్యులు మల్లేష్, మనమ్మ, సౌందర్య,మధు,శ్రావణి, నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, వంగాల మల్లేష్, శ్రీశైలం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా బోర్డుల తొలగింపు

**ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపులా షాపుల ముందు ఉన్న బోర్డులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి వాహనదారులకు పాదాచారులకు ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న బోర్డులను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ షాపులో యజమానులు రోడ్డుకు అడ్డుగా ఎటువంటి బోర్డు పెట్టకుండా ఉండాలని మున్సిపల్ సిబ్బందికి సహకరించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జగన్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు ప్రసాదు ,శివ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మొదటిరోజు ప్రశాంతంగా జరిగిన పదవ తరగతి పరీక్షలు



అనంతగిరి మార్చి 14 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.మొత్తం 79 మంది విద్యార్థులకు గాను 79 మంది విద్యార్థులు హాజరైనట్టు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు.విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాస్తున్నారని,పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు, పోలీసులు పర్యవేక్షణ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు.మొదటి తెలుగు పరీక్ష ఎటువంటి ఆటంకం లేకుండా,విద్యార్థులు ఆందోళన చెందకుండా పూర్తయిందని ఆయన అన్నారు.సెల్‌ఫోన్లు,ఇతర ఎలక్ట్రనిక్ పరికరాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించకుండా పరీక్షలు ప్రశాంతంగా,సజావుగా జరిగేలా ఎగ్జామినర్లు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు.పక్క వారితో మాట్లాడకుండా విద్యార్థులు ఎవరంతలో వారు పరీక్ష రాసేలా చూడాలని,కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.పరీక్ష కేంద్రంలో తాగునీరు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని,ఇతర సదుపాయాలన్నీ కల్పించాలని స్థానిక అధికారులకు ఆదేశించారు.

# మార్చి నెలలో కూడా పొగమంచు... ప్రజల ఆశ్చర్యం

**మోత్కూర్ మార్చి 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మార్చి నెలలో కూడా ఉదయం వేళల్లో రహదారులపై పొగమంచు కమ్ముకోవడం ఒక విచిత్రమని ప్రజలు వాపోతున్నారు. సాధారణంగా చలికాలం ముగిసే సరికి పొగమంచు తగ్గిపోతుంది. అయితే ఈసారి మాత్రం ఉదయం 7:30 గంటల వరకు కూడా పొగమంచు కనిపించడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఉదయం సమయంలో రహదారులపై దట్టమైన పొగమంచు ఉండడంతో ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రెండు చక్రాల వాహనదారులు, ఆటో డ్రైవర్లు, ఉద్యోగాలకు వెళ్లే వారు నెమ్మదిగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కారణంగా రహదారులు స్పష్టంగా



కనిపించక వాహనదారులు అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. మార్చి నెలలో కూడా ఇలాంటి పరిస్థితి ఉండడం ఆశ్చర్యకరమని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# పంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**- పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు మట్టపల్లి వీరబాబు**

**అనంతగిరి మార్చి 14 (ప్రజా జ్యోతి):**

ఈనెల 17వ తేదీన హైదరాబాదులో జరగబోయే తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని కార్మికులు అధిక సంఖ్యలో జయప్రదం చేయాలని అనంతగిరి మండల పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు మట్టపల్లి వీరబాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మట్టపల్లి వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీల ద్వారానే చెల్లించాలని నిర్ణయిస్తూ మార్చి 2వ తేదీన జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా నేరుగా కార్మికుల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని వారు తెలిపారు.వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,బకాయి వేతనాలు తక్షణమే



చెల్లించాలని,ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్క పూట పని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని పంచాయతీ కార్మికులందరూ హైదరాబాదులో జరగబోయే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**న్యాయవాది రహీం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**ముఖ్య అతిథిగా హాజరైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**హాజరైన పలువురు మైనారిటీ ప్రముఖులు**



**భువనగిరి,మార్చ్ 14 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయవాది అంజుమన్ కమెటీ అధ్యక్షులు ఎం ఏ రహీం ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ సోదరులకు విద్యానగర్ లోని తన నివాసం వద్ద ఇఫ్తార్ విందును,ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్



మాసాన్ని పురస్క రించుకొని కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీలకు సోదర భావంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అదేవిధంగా పవిత్ర రంజాన్,మాసంలో,ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ,ప్రజలపై అల్లా దీవెనలు ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషా లతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. అలాగే లిఅడ్వకేట్ ఎం ఏ రహీం మాట్లాడుతూ గంగ జమున తహేజీబ్ లాంటి పండుగ,వాతావరణం గత ఏండ్ల నుండి భువనగిరి లో కొనసాగుతుందని తెలిపారు అదే,విధంగా కుల మతాలకు అతీతంగా తన దగ్గరికి వచ్చే క్లయింట్ లకు ఉచితంగా సేవలు అందిస్తున్నానని తెలిపారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతు,రంజాన్ మాసం లో కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందుతో పాటు పేద ముస్లిం మైనారిటీ వర్గాలకు రంజాన్ తోఫా,మరియు ఆర్థికంగా,తోడ్పాటు అందించడం తో పాటు పేద విద్యార్థుల కు లక్షల రూపాయలు స్కాలర్షిప్ లు అందజేస్తున్నారని ప్రతి యేటా సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారని దీనికి నిదర్శనం అడ్వాకెట్ రహీం అని అన్నారు.అలాగే ఇట్టి ఇఫ్తార్ విందు దేవుడు స్వీకరించాలని అన్నారు.వారికి వారి కుటుంబానికి అల్లాహ్ ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయని అన్నారు.అలాగే ఎల్లప్పుడూ ముస్లిం, మైనార్టీలకు ఇతర వర్గాల వారికి న్యాయపరంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.హిందూ ముస్లిం బేదాభిప్రాయం లేకుండ అందరు కలిసి మెలిసి ఉండాలని ఇఫ్తార్ పార్టీ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.ఇఫ్తార్ విందులో గ్రంథాలయం చైర్మన్,అవేస్ చిస్తీ, మున్సిపాలిటీ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అంజుమన్ కమెటీ సభ్యులు ఇక్బాల్ చౌదరీ ఆబెద్ అలీ ఎండీ మజహర్ ఇతర ప్రముఖులు మైనారిటీ నాయకులు హాజరయ్యారు..



# నల్గొండ మార్కెట్ చైర్మన్ పదవీకాలం 6 నెలలు పొడగింపు

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ

## మంత్రి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్




నల్లగొండ మార్చి 14 (ప్రజా జ్యోతి)

నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడగించారు. ఈ మేరకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిప్పర్తి మండలానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరుడు జూకూరి రమేష్ కు అవకాశం దక్కింది. 2024 మార్చి 12న నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు చేపట్టగా రెండు సంవత్సరాల పదవి కాలం ఈనెల 12న ముగిసింది. పాలకవర్గం పదవి కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ పాలకవర్గం తరఫున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానని తెలిపారు. మార్కెట్ నిధులతో పాటు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో రైతులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలను చేపడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహకరించిన తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ దేశపాక లత రాజేష్

చిట్యాల మార్చి 24(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఎన్నికల్లో హామీ మేరకు తన 7 వ వార్డులో ఆడపిల్ల పెళ్లయితే ఆడపడుచు పెళ్లి కానుకగా 15116/- ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారము శనివారం తన 7 వార్డుకి చెందిన బొల్లగి



యాదయ్య -ముత్యాలమ్మ కూతురి వివాహానికి రూ.15116/- అందివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పోకల సామ్యూల్, పోకల అశోక్, ఏసురత్నం, సుందర్, యాదయ్య, నాగరాజు, సుధాకర్, వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మోత్కూరులో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



మోత్కూరు మార్చి 14 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ' పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా పట్టణ ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలను పొందాలని సూచించారు. అనంతరం వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ -- మూడు కేంద్రాల్లో 100 శాతం హాజరు

మోత్కూరు మార్చి 14 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో జరుగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు 100 శాతం హాజరై పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) మోత్కూరు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణపై పర్యవేక్షించారు. పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయా, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించారా అనే విషయాలను ఆయన పరిశీలించారు. అలాగే జిల్లా విద్యాశాఖాధికారి కె. సత్యనారాయణ కూడా మోత్కూరు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరులో పరీక్ష పూర్తయ్యే వరకు అక్కడే ఉండి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ తనిఖీల సమయంలో మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) సత్యనారాయణ కూడా వారి వెంట ఉన్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించబడినట్లు అధికారులు వెల్లడించారు.

# నతానియల్ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

ఆలేరు మార్చి 14 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన నతానియల్ కుటుంబ సభ్యులను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ సుధారాణి, ఆలేరు మాజీ వైస్ఎంపీపీ లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకరయ్య, ఉప సర్పంచ్ గాజుల దశరథ, వార్డు మెంబర్ బుచ్చపతి, నాయకులు దీప, లక్ష్మయ్య ,మల్లేష్ యాదగిరి ,సదానందం ,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శస్త్ర చికిత్స మెగా శిబిరాన్ని విజయవంతం చేయాలి- సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు

అనంతగిరి మార్చి 14 ( ప్రజాజ్యోతి):



మండల పరిధిలో గల వాయిలసింగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ గద్దె రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు గద్దె రఘు,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోషల్ వర్కర్,స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్ లయన్స్ క్లబ్ కోదాడ వారి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి శస్త్ర చికిత్స మెగా శిబిరాన్ని వినియోగించుకోవాలని సర్పంచి నందిగామ శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఉదయం 9 గంటలకు కంటి శస్త్ర చికిత్స ప్రారంభం అవుతుందని,వాయిల సింగవరం,రత్నవరం,చుట్టుపక్కల తండా పరిసర గ్రామం ప్రజలు ఆధార్ కార్డు వెంట తీసుకుని వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు.లయన్స్ కంటి ఆసుపత్రి సూర్యపేట వైద్యులు పరీక్షించి కంటి పొరలు ఉన్నవారికి,కళ్ళజోడు అవసరమైన వారికి సబ్సిడీ ధర(రూ.250)కు మాత్రమే అందజేస్తారని వారు సూచించారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సీఐ రాజు

నాంపల్లి, మార్చి,14(ప్రజా జ్యోతి):మైనర్లు వాహనాలు నడపడం, వారిని ప్రోత్సహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజు వెల్లడించారు. శనివారం నాంపల్లి పరిధిలో సీఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినారు. ఎవరైతే మైనర్లు వాహనాలు నడుతున్నారో, రాష్ డ్రైవింగ్ చేస్తున్నారో వారిని స్టేషన్ తీసుకువెళ్లి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మైనర్లు వాహనాలు నడిపిన మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎస్సై కే లింగారెడ్డి, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.



# ముస్లిం సోదర సోదరీ మణులకు కౌన్సిలర్

# కౌన్సిలర్ జగన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

**భువనగిరి,మార్చ్ 14**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సి పాలిటీ పరిధిలో ని,20వ వార్డులో స్థానిక కౌన్సిలర్ హేమలత జగన్మోహన్,సొంత నిధులతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ పండుగ పురస్కరించుకొని, దివంగత నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు,కీర్తిశేషులు హస్మతుల్లా షాజ్ఞాపకార్థంతో నిరుపేద ముస్లిం లకు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం వారి కుమారుడుమాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ముల్తానిషా (ముత్తు)చేతులమీదుగా పంపిణీ కార్యక్రమం చేపట్టడం





జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్,మాట్లాడుతూ రంజాన్ అంటేనే నిరు పేద లకు దాన ధర్మాలు చేయడం అని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం లో కఠోర ఉపవాస దీక్షలు చేపడుతారని అల్లాహ్ దయ ఎప్పటికి భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని అన్నారు.. అలాగే అందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల వినోద్ నరాల ఎట్టయ్య,టెంపుల్ చైర్మన్ చాగంటి సురేష్,ధర్మకర్త పల్లెపాటి రామాంజనే యులు,సోమ రవీందర్ రెడ్డి,దోప్ప హరికృష్ణ కర్తల జగన్, మహమ్మద్ అక్బర్,యాట ప్రసాద్,ఉబేద్,సద్దాం,మరియు భీష్మ యూత్ సభ్యులు,వార్డు సభ్యులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలనలో పాత్రల ద్వారా "ప్రతిభ చాటిన విద్యార్థులు"

**ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**



**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కేవలం వేషధారణతో మాత్రమే కాకుండా వినూత్నంగా విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. పాల్గొన్న విద్యార్థులకు మెమెంటోలు, బహుమతులు అందజేశారు. పాఠశాల హెడ్‌మాస్టర్ పంతులు మధుబాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమం సమగ్రంగా సాగిందని తెలిపారు. విద్యార్థులు పూర్తిగా తమ పాత్రల్లో ఒదిగి పోయారని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు మరియు ఆదర్శ భావాలను పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, కరుణా మేరి, కుమారి సంగీత, రేణుక, ఆటెండర్ బాగ్యమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానకు ఫ్రిడ్జ్ బహూకరణ

**కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ పరెడ్డి సీతారాంరెడ్డి**



పెన్ పహాడ్ మండలం మార్చి 14 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గతప్రభుత్వం బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లెదావఖానలో మందులు నిల్వ ఉంచుటకు ఫ్రిడ్జ్ లేక ఇబ్బంది కలుగుతుందనియంయల్‌ఎచ్ పి,ప్రియాంక మరియు దావఖాన సిబ్బంది, కాకతీయ విద్యాసంస్థల చైర్మన్,మాజీ సర్పంచ్ వర్యులు పరెడ్డి సీతారాం రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి ఫ్రిడ్జ్ ను పల్లె దవఖానకు బహూకరించారు. ఈ



సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు జూలకంటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి గ్రామంలో ఎవరికి ఇబ్బంది వచ్చిన తన వంతు సహాయం చేస్తున్నాడని గుర్తు చేశారు. పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ బహుకరించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్యగౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, సతీష్, సొంటి శ్రీనుగౌడ్ ,పందుల నాగరాజుగౌడ్, సైదిరెడ్డి,చింత కిరణ్,పి ఆర్ పి మండల నాయకులు జాల నాగరాజు యాదవ్,రాము గౌడ్,జాల కృష్ణ యాదవ్ లు పాల్గొన్నారు. అనంతరం పల్లె దావఖాన సిబ్బంది,ఆశ వర్కర్లు, దాత: కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ పరెడ్డి సీతారాం రెడ్డి, ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మోదు నర్సిరెడ్డి లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏయన్ఎం మాదవి,ఆశ వర్కర్లు రాణి, నాగమణి, వనజ, నీలావతి పాల్గొన్నారు

# మోటార్ వైన్డింగ్ షాప్ ప్రారంభోత్సవం

రాజాపేట, మార్చి 14( ప్రజా జ్యోతి ) రాజపేట మండలం పొట్టి మర్రి శ రోడ్లో, గజం హారిక హరిబాబు మోటర్ వైన్డింగ్, షాప్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. హారిక హరిబాబు దంపతులను, ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజ మహేష్ మాదిగ శాలువతో సత్కరించి, శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు, బుడిగే పెంటయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ నాయకులు.. ఇంజ నరేష్, సర్పంచులు, భీమ గాని రూప బాల నరసయ్య, నడిమింటి నరేష్, పల్లె సంతోష్ గౌడ్, నాయకులు సంగమ్ మధు, మహమ్మద్ అన్వర్, గుర్రం బాబు, గుర్రం శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన బిర్ల ఐలయ్య

**గ్రామంలో మహిళా సంఘ భవనం మరియు రెండు సిసి రోడ్లు శంకుస్థాపన**

**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**ఆలేరు, మార్చి 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పలు గ్రామాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. దానిలో భాగంగా కాటేపల్లి గ్రామంలో రెండు సిసి రోడ్లు, మహిళా సంఘ భవనం, యాదవ సంఘం భవనం లకు శంకుస్థాపన చేయడం జరిగింది. తదుపరి జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం నూతన ఇందిరమ్మ గృహంను ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదర్ గౌడ్ , ఉపసర్పంచ్ వల్లాల పుష్పలత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ఎమ్మె కోటేష్, అనంతుల సతీష్, మండల మహిళా నాయకురాలు పచ్చిమట్ల మాధవి, వార్డు మెంబర్లు గంధ మల్ల నరసింహ, మధు, పల్లపు నరేందర్, గంధ మల్ల స్వరూప, జువ్వగారి మణమ్మ, మంత్రి జయమ్మ, మరియు కాంగ్రెస్ నాయకులు పశ్చిమట్ల మధు, మనోజ్, రాజు, మహేష్ మరియు వల్లాల భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల గురించి పోరాడిన న్యాయవాదిని కలిసిన రాజపేట ఉద్యమకారులు

రాజపేట మార్చి: 14 (ప్రజా జ్యోతి ) తెలంగాణ ఉద్యమకారుల పక్షాన వాదించి హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ ఇచ్చుటకోసం హైకోర్టులో వాదించి జడ్జి ద్వారా తీర్పు చెప్పించిన తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ జి కరుణాకర్ రెడ్డి ని హైదరాబాదు ప్రెస్ క్లబ్ లో శనివారం రాజపేట మండల తెలంగాణ ఉద్యమకారుల అధ్యక్ష ఉపాధ్యక్షులు మారోజుకుమారస్వామి పెంట సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# స్క్రైబ్ తో ఎస్ఎస్సి పరీక్షలు రాస్తున్న శ్రీరాముల అజయ్...

**రాజాపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి )**

రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన శ్రీరాముల అజయ్ స్క్రైబ్ సాయంతో ఎస్ఎస్సి పరీక్షలకు హాజరయ్యాడు. మానసిక వైకల్యం ఉన్న శ్రీరాముల అజయ్ అదే గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న పిడుగు నవదీప్ సాయంతో ఎస్ఎస్సి పరీక్షలకు రాస్తున్నాడు. మొదటి రోజు శనివారం తెలుగు పరీక్ష కు హాజరయ్యాడు. కురారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి ప్రోత్సాహం, ఎంఈఓ చందా రమేష్ సహకారంతో స్క్రైబ్ తో పరీక్షలు రాస్తున్నాడు. అందుకుగాను సంబంధిత ధ్రువీకరణ పత్రాలను డీజీఈ ( డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ ) కు పంపి స్క్రైబ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అనుమతి రావడంతో ఎస్ ఎస్ సి పరీక్షలకు శ్రీరాముల అజయ్ 9వ తరగతి చెందిన పిడుగు నవదీప్ తో కలిసి హాజరయ్యాడు. మొదటి రోజు పరీక్ష పూర్తి అయిన తర్వాత వారిద్దరిని ప్రశ్నించగా తెలుగు పరీక్ష మంచిగా రాసినట్లు చెప్పాడు. కుర్రారం ఉన్నత పాఠశాల నుండి మొత్తం 9 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతుండగా అందులో నలుగురు అమ్మాయిలు ఐదుగురు అబ్బాయిలు ఉన్నట్లు హెచ్ ఎం తెలిపారు. గత సంవత్సరం పాముకుంట ఉన్నత పాఠశాల నుండి ఎంఈఓ చందా రమేష్ సహకారంతో ఓ విద్యార్థి స్క్రైబ్ తో పరీక్ష రాయగా ఉత్తమ మార్కులు సాధించాడు. ఈ విద్యా సంవత్సరంలో కుర్రారం గ్రామం నుండి స్క్రైబ్ తో పరీక్షలు రాయడం జరుగుతుంది.

# బీర్ల ఫౌండేషన్ ద్వారా ముస్లిం లకు తోఫా అందజేత

రాజాపేట మార్చి 14 (ప్రజా జ్యోతి )కాంగ్రెస్ పార్టీ బీర్ల ఫౌండేషన్ తరపున రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కొనసాగించారు. రాజపేట మండలంలోని పాముకుంట మధిర గ్రామమైన కాష గూడెంలోని ముస్లిం కుటుంబాలకు కానుకలను స్వయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ గ్రామ సర్పంచి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంగ నరేష్ గౌడ్ ఉప సర్పంచ్ షరీఫ్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని పాండు, రాజాపేట గ్రామ ఉపసర్పంచి నమిల కేదారి గౌడ్, రంగా పాండు కుల పెద్దలు ఎండీ మద్దుమ్ కరీం ఇతర నాయకులు పాల్గొని కృతజ్ఞతలు చెప్పారు.

# విశ్వకర్మ యోజన పథకం ద్వారా కుమ్మరి సారే అందజేత.

రాజాపేట మార్చి 14 (ప్రజా జ్యోతి ) ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద రాజపేట గ్రామానికి చెందిన నాగపూరి ప్రవీణ్ కి స్థానిక సర్పంచ్ కోయ మధు శనివారం విద్యుత్తుతో నడిచే కుమ్మరి సారి కిట్టుని అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ కోయ మధు మాట్లాడుతూ యువత ఉపాధి పొందడానికి విశ్వకర్మ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,అదేవిధంగా ముద్ర లోన్లు కూడా వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శెంకర్, చెలమ లపల్లి లక్ష్మణ్, చిగుళ్ల బీరయ్య,మేక సిద్దులు,దొంతి రమేష్, సాధన బోయిన విగ్నేష్, మొహ్మద్ కాజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు.. ఒక్క విద్యార్థి గైర్హాజరు

**మిర్యాలగూడ,మార్చి14, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 12 కేంద్రాలను ఏర్పాటు చేయగా పకడ్బందీ ఏర్పాట్ల మధ్య లాంగ్వేజ్ -1 తెలుగు పేపర్ ప్రశాంతంగా నిర్వహించారు. 12 కేంద్రాలలో 2,863 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానుండగా ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి డి.ధర్మానాయక్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సెంట్ మేరీ బాలికల హైస్కూల్, భారత్ హైస్కూల్, హౌసింగ్ బోర్డు కాలనీ చైతన్య హై స్కూల్, బకల్వాడ జడ్పి హైస్కూల్, ఎస్.పి.ఆర్. హైస్కూల్, కాకతీయ కాన్సెప్ట్ హైస్కూల్, సంతోష్ నగర్ అభ్యాస్ టెక్నో హైస్కూల్, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య హైస్కూల్, సంతోష్ నగర్ శివాని హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో పరీక్ష కేంద్రాలను మిర్యాలగూడ మండల విద్యాధికారి డి.ధర్మానాయక్, నల్గొండ జిల్లా డిసిఇబి సెక్రెటరీ స్కాడ్ అధికారులు కే.శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పరీక్షలు ఉదయం 9:30




గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరగనుండగా కేంద్రాలకు పరీక్ష రాసే విద్యార్థులు 40 నిమిషాల ముందే హాజరు కావాలని అధికారులు కోరగా విద్యార్థులు మాత్రం 1 గంట ముందే కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లోకి క్షుణ్ణంగా ప్రతి విద్యార్థిని తనిఖీలు చేసి పంపించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తునిర్వహించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేశారు.

# మూడు పరీక్షా కేంద్రాల్లో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి):**

మండలంలోని పలు పరీక్షా కేంద్రాల్లో ఎస్ఎస్సి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లలో పరీక్షలు జరిగాయి. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 159 మంది, కృష్ణవేణి టాలెంట్





స్కూల్‌లో 213 మంది విద్యార్థులకు మొత్తం అభ్యర్థుల్లో ఒకరు పరీక్షకు హాజరు కాలేదని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ పరీక్షా కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లుగా జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఎండి మహమ్మద్ అలీ, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బి. గురునాథం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఈ. యాదగిరి విధులు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బోనగిరి నాగవర్ధన్ రెడ్డి ఫ్లయింగ్ స్క్వాడ్‌గా పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా అని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.



# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్





**చిలుకూరు మార్చి14:( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని వివిధ కుటుంబాలను కోదాడ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం పరామర్శించారు. జేర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు చవ్వ మల్లయ్య అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసంలో ఆయనను కలిసి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన యంయంఎఫ్ మేము సైతం ఫౌండేషన్ సలహాదారు షేక్ నాగుల్ పాషా తల్లి మహబూబి మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం చిలుకూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు తల్లి సైదమ్మ ఇటీవల మృతి చెందడంతో చిలుకూరు మండల కేంద్రంలోని వారి నివాసంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమాలతో పాటుగ మండల కేంద్రంలోని రామచంద్రనగర్ గ్రామానికి చెందిన నాయకులు బుడిగం సత్యం తల్లి భద్రమ్మ మృతి చెందడంతో వారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను



పరామర్శించినారు. వీరి వెంట మండల అధ్యక్షులు జానకి రామాచారి,తాళ్ళూరి శ్రీనివాస్, అలస కాని.జనార్ధన్, బెల్లంకొండ నాగయ్య,లింగరాజు , శ్రీను,పాషా,రామచంద్ర నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగం కిషోర్,ఉప సర్పంచ్ దోంగరి సోమయ్య,శీలం గురవయ్య,లక్ష్మయ్య,బుడిగం కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

# ఐరీస్ స్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామలింగేశ్వర స్వామి టెంపుల్ రోడ్డులో గల ఐరీస్ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. డీఈఓగా లక్ష్మిప్రణీత, ఎంఈఓగా జోషితారెడ్డి, హెచ్ఎంగా వర్షిత్ తోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రిన్సిపాల్ గా, అధికారులుగా వ్యవహరిస్తూ పాఠశాల నిర్వహణను చేపట్టడంతో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు బాధ్యతాయుతమైన ప్రవర్తన




అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సృజనారెడ్డి, జ్యోతి, భవాని, నవ్య, రాధిక, ఉదయశ్రీ, ఆస్మా, వర్షిణీ,సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత సైనికులుగా మారాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి)**

:వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు స్వచ్ఛత సైనికులుగా మారాలని సూర్యాపేట మున్సిపాలిటీ 43వ వార్డు కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రాణి రమేష్ అన్నారు. శనివారం ఆ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డులో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని అన్నారు. తడిచెత్తను కంపోస్టు ఎరువుగా రీసైక్లింగ్ చేయడానికి వీలుగా కూరగాయల



వ్యర్థాలను వేరుగా ఇవ్వాలని అన్నారు. చెత్తను డ్రైనేజీ కాలువలు, బహిరంగ ప్రదేశాలలో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ యశోద, వార్డు ఆఫీసర్ రవితేజ, జవాన్ శ్రీనివాస్, మిన్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు తాగు నీటిని పొదుపుగా వాడుకోవాలన. బొడ్డు సురేందర్ రావు సూచించారు.

**రామన్నపేట మార్చి 14 ప్రజా జ్యోతి.**

వేసవి దృశ్య మంచినీటినీ వృధా చేయకుండా, సాగు, తాగు నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఈఈ బొడ్డు సురేందర్ రావు సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ వాన కాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడం మూలంగా భూగర్భ జలాలు అమాంతం పెరిగిపోయిందని, ఆ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాగు సాగునీటిని పొదుపుగా వాడుకొని పక్షంలో భూగర్భ జలం పెరిగిన స్థాయిలోనే అడుగంటే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ



జిల్లాలో పలు ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటున్నట్లు వార్తాపత్రికల్లో వార్తా కథనాలు వస్తున్నాయని అన్నారు. నల్లాల ద్వారా వచ్చే నీటిని వృధా చేయరాదని, నల్ల నీటిని పట్టుకున్న తర్వాత మిగతా నీటిని వృధాగా మురికి కాలువల్లోకి వదిలేయకుండా నల్లను బందు చేయాలని ఆయన సూచించారు. రైతులు అదేపనిగా మోటర్ ఆన్ చేసి నీటిని వృధా చేయరాదని, పంటలకు సరిపోయిన తర్వాత మోటార్ విధిగా బంద్ చేయాలని ఆయన సూచించారు. మంచినీరు కలుషితమైతే ఆరోగ్యం దెబ్బతింటుందని, నీటిని సురక్షితంగా ఉంచాలని, సురక్షిత నీటిని సేవించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ వేసవికాలంలో ఎండలు తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించినందున తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి

**సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ డిమాండ్**

**మఠంపల్లి మార్చి 14 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు వెంటనే నూతన పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయ క్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం మఠంపల్లి పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ గత 60,70 సంవత్సరాలుగా



మండల పరిధిల ఆ గ్రామాలలో వివిధ సామాజిక తరగతులకు చెందిన వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలియజేశారు. ఆ కాలంలో భూమిలేని పేదలందరికి ఆ నాటి ప్రభుత్వం భూములను పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడంతో ఆ భూములను పైసా పైసా కూడేసుకుని రెక్కలు ముక్కలు చేసుకొని సాగులోకి తెచ్చి ఆ భూమి మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో వారందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా ఆపడంతో వారు ప్రభుత్వం నుండి అందించిన రైతు రైతు బంధు, ప్రమాదం జరిగినప్పుడు బీమా, బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు.

# బండి సంజయ్ పాదయాత్రలో తేనెటీగల దాడి

**కరీంనగర్,**

కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' పాదయాత్రలో అనుకోని సంఘట న చోటుచేసుకుంది. రామడుగు మండలం కోనరావుపేట ప్రాంతంలో యాత్ర సాగుతుండగా డ్రోన్ కెమెరా ద్వారా ఫుటేజ్ తీసేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు. ఈక్రమంలో చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు డ్రోన్ తగిలింది. దీంతో ఒక్కసారిగా తేనెటీగలు పైకి లేచి దాడి చేశాయి. వెంటనే బండి సంజయ్, ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. తేనెటీగల దాడితో యాత్రలో పాల్గొన్న కార్యకర్తలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.తేనెటీగల దాడిలో నలుగురు బీజేపీ కార్యకర్తలు గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం తిరిగి మొదలైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద' యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు సాగనుంది. మొత్తం 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది. ఈరోజు సాయంత్రానికి కొండగట్టుకు బండి సంజయ్ పాదయాత్రగా చేరుకోనున్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్‌లో విషాదం.. చిరుత పులి మృతి.. ముగ్గురు వేటగాళ్ల అరెస్ట్

**మంచిర్యాల,**

వన్యప్రాణుల సంరక్షణకు నిలయమైన కవ్వాల్ టైగర్ రిజర్వ్( పరిధిలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని తాళ్లపేట రేంజ్ అటవీ ప్రాంతంలో ఒక చిరుత పులి( అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన అటవీ శాఖ వర్గాల్లో కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న చిరుత కనిపించకపోవడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాళ్లపేట రేంజ్ పరిధిలో చిరుత కళేబరాన్ని గుర్తించారు. ఈ ఘటనపై అటవీశాఖ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇది వేటగాళ్ల పనిగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.దర్యాప్తులో భాగంగా అటవీ శాఖ ప్రత్యేక బృందాలు, అనుమానితుల కదలికలపై నిఘా పెట్టారు. పక్కా సమాచారంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి చిరుత గోర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల అవయవాల స్మగ్లింగ్ ముఠాతో వీరికి ఏవైనా లింకులు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం షెడ్యూల్-1 జాబితాలో ఉన్న చిరుతను వేటాడడం తీవ్రమైన నేరం. పట్టుబడిన నిందితులపై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# టాంజానియాకు టెక్నాలజీ సహకారం.. ముందుకొచ్చిన తెలంగాణ

**హైదరాబాద్,**

టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్( గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

# రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలి

## సిఐటియు జిల్లా 13 వ మహాసభలో రాష్ట్ర కోశాధికారి రాములు




**నల్లగొండ మార్చి 14 (ప్రజా జ్యోతి )**

రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చించాలని, ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ అమలు చేయబోమని తీర్మానం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలోని పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో సీఐటీయూ నల్గొండ జిల్లా 13వ మహాసభలు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, డబ్బి కార్ మల్లేష్, ఎండి సలీం వీ.భూ లక్ష్మి లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాములు మహాసభలు ప్రారంభించి మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్లు అమలు చేయం అని కేరళ రాష్ట్రంలోని వామపక్ష ప్రభుత్వం ఇప్పటికే తీర్మానం చేసిందని తెలంగాణ అసెంబ్లీలో కూడా తీర్మానం చేయాలి డిమాండ్ చేశారు రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరించకుండా కాలయాపన చేయడం వల్ల సుమారు కోటి మంది కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 జనవరిలో డ్రాఫ్టు ఇచ్చి పెండింగ్ లో పెట్టింది. రెండు సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వేతనాలు సవరించకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు పిఆర్సి గడువు ముగిసి 2 సంవత్సరాలు గడిచినా వేతన సవరణ చేయలేదు. 2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సి వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.. కాంట్రాక్టు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారి సర్వీసులు క్రమబద్ధీకరించాలని, పెన్షనర్స్, రిటైర్మెంట్ ఎంప్లాయిస్ బకాయిలు పూర్తిగా చెల్లించాలని, ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్స్, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్స్, నేషనల్ హెల్త్ మిషన్, మిషన్ భగీరథ తదితర ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000/- లకు తగ్గకుండా నిర్ణయించాలి. కార్మిక చట్టాలు అమలు చేయాలి. గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని, పర్మినెంట్ చేయాలని, బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రస్తుతం పనిచేస్తున్న 3,797 మంది విఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలి. వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతి ఉపసంహరించుకోవాలి. సహజ మరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి. హమాలీలకు, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్కు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. వెల్ఫేర్ బోర్డు స్కీమ్లు అమలు చేయాలి. అన్నిరకాల హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలి. ఆర్టీసిలో ప్రైవేట్ వారికి ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వకుండా ఆర్టీసికి ఇవ్వాలి. ప్రభుత్వమే ఆర్టీసిని నిర్వహించాలని కోరుతున్నాం. రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వివిధ రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరాలని కోరుతున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 3వ బడ్జెట్ పెడుతున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో అనేక వాగ్దానాలు చేసింది. ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగానైనా నిర్దిష్టంగా చర్చించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యక్రమాలను నివేదిక ప్రవేశపెట్టగా 33 మండలాల నుండి చర్చల్లో పాల్గొని ఏకగ్రీవంగా ఆమోదించినారు. మార్చు 16 నుండి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కార్మికులకు రావాల్సిన వాటా కోసం జరిగే చలో హైదరాబాద్ మహాసభ ప్రారంభానికి ముందు జిల్లా అధ్యక్షులు చిన్నపాటి లక్ష్మీనారాయణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లులి హాజరై కార్మిక పోరాటాలకు రైతాంగం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని కార్మిక కలిసేగా ఐక్యతతో కేంద్ర ప్రభుత్వం విధానాలపై పోరాటాలు చేద్దామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి భనాల పరిపూర్ణ చారి ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతంరెడ్డి, అవుత సైదులు, బి ప్రమీల, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న, నల్ల వెంకటయ్య, కానుగు లింగస్వామి, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా నాయకులు జిట్టా నగేష్ పెంజర్ల సైదులు రొండి శ్రీనివాస్, లకపాక రాజు అద్దంకి నరసింహ ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం భవన నిర్మాణం హమాలీ ట్రాన్స్పోర్ట్ పవర్లూమ్ తదితర సిఐటియు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పోలే సత్యనారాయణ చవిటి వెంకటమ్మ బొందు పార్వతి, పొన్న అంజయ్య, సలివొజు సైదాచారి జింజరాల శ్రీనివాస్, అనురాధ, సునీత శ్రీ వాణి దయానంద్ వరికుప్పల ముత్యాలు చేరిపోతుల ధనంజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం: 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు

**హైదరాబాద్,**

మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు మన హైదరాబాద్ ప్రయాణి కులపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో 13 అంతర్జాతీయ సర్వీసులు రద్దు అయ్యాయి. హైదరా బాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన పలు అంతర్జాతీయ విమానాలు ఈరోజు (శనివారం) రద్దు అయ్యాయి. మిడిల్ ఈస్ట్‌లో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ప్రయాణికుల భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు.

### రద్దయిన విమానాల వివరాలిలా..

మిడిల్ ఈస్ట్ దేశాల్లో యుద్ధ వాతావరణం కారణంగా ఆయా దేశాల ఎయిర్ స్పేస్ (వాయు మార్గం) తాత్కాలికంగా మూసివేశారు. ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడుల వల్ల అంతర్జాతీయ ఎయిర్ ట్రాఫిక్ పూర్తిగా ప్రభావితమైంది.